పల్లవి: గల్లీ సిన్నది గరీబోళ్ల కథ పెద్దది వాళ్ళ ఉన్న
ఇల్లు కిల్లీ కొట్ల సిన్నగున్నవి గల్లీ సిన్నది |2|

వాళ్ళ ఇండ్ల కన్నా మేలు రా పలకునామా బండ్లు రా
పాత రైలు డబ్బలోల్ల పడాఉన్నవేందిరో ||పల్లవి||
తుమ్మలు కడపలు తుప్పు వట్టిన శిల్పులు
పుచ్చు పోన తలుపులేమో పెచ్చులూడి ఉంటయీ |పల్లవి||
ఎత్తు మనిషి సుట్టమై కొత్త ఇంటికొస్తారా
పైన కడప తగిలి సెత్తి బొప్పి కట్టి పోతదో||పల్లవి||

దర్వాజలిరుకు దగ్గర జరిపి కట్టుకుంటారో
లావు గున్న కోడి పుంజు దూర కష్టమైతదో ||పల్లవి||
కలిగినోళ్ల కాళ్ళనీళ్ళ వరద మురుగు నీళ్లురా
విల్లా నల్ల పైపుతోని వియ్యమందుకుంటయో||పల్లవి||
వెల్గుతున్నా బల్బుల వెల్తురెంత ఉందిరా
నూటికొక్క ఇంట్లకూడా ట్యూబులైట్ లేదురా||పల్లవి||

సెకండ్హ్యాండ్ టీవీరో దని శబ్దమేందో చూడరా
లోటలరాళ్లు ఏసినట్లు లొడ లొడ వినిపిస్తదో||పల్లవి||
ఇంటికొక్క గాధరా విచారిస్తే బాధరా
ఆ గాధలన్ని తలుసుకొంటే గుండె గావరైతది ||పల్లవి||
పర్సుకున్నా పట్టాపైపనాలు పెట్టుకుంటాడో
డొక్కు స్కూటర్ వస్తదని దిక్కులు చూస్తుంటాడో||పల్లవి||



Contributed By:Hareesh Chinthala

నడుమువంచి దొబ్బేటి నాల్గు గిరలా బండి రా

ఉల్లిగడ్డ అమ్ముతేసే కడుపులో కురుపొస్తదో||పల్లవి||

మూడుజాన్ల పోరడు వాని బాధలేమో బారెడు

వాడు చేసే దందా సారెడు వాడికేడ దీరు బాధలు||పల్లవి||

కాలే కడుపుకాసరా గాలి బుంగలమ్ముడు

పిన్నీసులు రిబ్బన్లు కన్నీరులు తుడుసునా ||పల్లవి||

కల్లుపాక ఎల్లమ్మగుడి కలుసుకోని ఉంటవి

తాగినోళ్ళు ఉగుకుంటా రాగమెత్తుతుంటరో||పల్లవి||

ఇరుకు ఇంట్ల నరకమై వీధులల్లకొస్తారో

పోరలేమో దుమ్ములోన పొర్లాడుతూ ఉంటారో||పల్లవి||

కోరి కోరి వారముల కూరా తెచ్చుకుంటారో

పుదీనా కొత్తిమీర దాంట్ల కలుపు కుంటారో||పల్లవి||

అల్లం ఎల్లిపాయ దంచి మసాలాదట్టించిన

మోరికాడ వాసనకు కూర కంపు కొడ్తతో||పల్లవి||

దువ్వుకుసే దువ్వెన పండ్లుపన్లుఇరిగి పోయివుంటధీ

ఎవ్వరింట్ల చుసిన ఎందుకోఅద్దంపగిలి ఉంటది||పల్లవి||

సిత్తూబొత్తు బతుకులు ఉసియూసిన దండలూ

సిల్లార కొట్లల్లా వాళ్ళు చిన్న కాత పెడతారో ||పల్లవి||

ఏన్లకేన్లు గడిసేరా ఎట్టి బతుకులింతేరా

ఎవరేలిన గానీ గల్లీ రోపమేమి మారేరా||పల్లవి||



Contributed By:Hareesh Chinthala
teluglyrics.org